# జగన్‌ను కలిసిన సురేంద్ర రెడ్డి.

బెంగళూరులోని జక్కూరు ఎయిర్ పోర్ట్ వద్ద జగన్ కు బొకే అందజేసిన దృశ్యం.

గోరంట్ల ఏప్రిల్ 16 సీమ వార్త.



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని బెంగళూరులోని జక్కుర్ ఎయిర్ పోర్ట్ లో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటమ్మ పల్లి పంచాయతీ కన్వీనర్ సురేందర్ రెడ్డి జగన్ ను కలసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ తో పాటు స్థానిక పార్టీ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, రాజేష్ తదితరులు జగన్ కలిసినట్లు తెలిపారు.


సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

శుక్రవారం 17 ఏప్రిల్ 2026


# అంధకారం నుండి వెలుగులోకి



పేదల కళ్లకు ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సలు.. లబ్ధిదారుల కళ్లలో ఆనందం

ధర్మవరం లో కంటి వెలుగుల సాఫల్యం..

మంత్రి సత్యకుమార్ చొరవతో వెయ్యి మందికి కంటి వైద్యసేవలు

396 మందికి కాట శస్త్ర చికిత్సలు.. సేవలందించిన శంకర నేత్రాలయ వైద్యనిపుణులు

మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం.. శంకర నేత్రాలయ వైద్యులకు ఘన సన్మానం





ధర్మవరం రూరల్ ఏప్రిల్ 16 ( సీమవార్త):

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి చొరవతో వందలాది మంది కళ్లలో కొత్తకాంతులు విరిసాయి.అసలే చూపు కనిపించక కొంతమంది, మసకబారిన కళ్ళతో ఇబ్బందిపడుతూ బాధపడేవారు వందలాది మంది .వీరందరికీ నేనున్నానంటూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ అండగా నిలిచారు.ధర్మవరం కేంద్రంగా మంత్రి ప్రత్యేక చొరవతో సంస్కృతి సేవా సమితి సహకారంతో, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన బెంగళూరు శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సలకు శ్రీకారం చుట్టారు. మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో గత పది రోజులుగా నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు విజయవంతంగా కొనసాగాయి. గ్రామీణ ప్రాంతాలకు నిపుణుల వైద్యం చేరువ కావడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ శిబిరానికి హాజరవడం జరిగిందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది . కంటి పరీక్షల కార్యక్రమంలో మొత్తం 1000 మంది రోగులకు స్క్రీనింగ్ నిర్వహించగా, అందులో 396 మందిని కంటిశుక్లం (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలకు ఎంపికైనట్లు డాక్టర్లు తెలిపారు. మరో 290 మందిని మెరుగైన వైద్యం కోసం చెన్నై శంకర నేత్రాలయ బేస్ హాస్పిటల్‌కు రిఫర్ చేశారు.ఆరు రోజుల పాటు నిరంతరంగా నిర్వహించిన కంటిశుక్లం శస్త్రచికిత్సల్లో మొత్తం 396 మందికి విజయవంతంగా ఆపరేషన్లు నిర్వహించడం జరిగింది. శస్త్రచికిత్సల అనంతరం రోగులు వేగంగా కోలుకుంటూ తమ సాధారణ జీవనశైలికి తిరిగి చేరుకుంటున్నారని మంత్రి కార్యాలయం వివరించింది. ఈ కార్యక్రమం ప్రభావం కేవలం గణాంకాలకే పరిమితం కాలేదని, ప్రతి సంఖ్య వెనుక ఒక జీవితం, ఒక కుటుంబం, ఒక కొత్త ఆశ ఉందని మంత్రి కార్యాలయం భావోద్వేగంగా తెలియజేసింది. ఈ సేవా కార్యక్రమం ద్వారా మళ్లీ ప్రపంచాన్ని చూడగలిగిన వారు హర్షం వ్యక్తం చేశారు. కాగా వారంతా మంత్రిపై చిత్రపటానికి అభిమానంతో పాలాభిషేకం చేశారు. కంటి వెలుగు అంటే జీవన వెలుగు అనే భావనను ఆచరణలో చూపిస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ సేవా భావానికి ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియిచేశారు. ఇదిలా ఉండగా గత పది రోజులుగా - మిగతా3లో

# యావత్ మహిళా లోకం గర్వించే రోజు ఇది



....పార్లమెంట్ లో మహిళా బిల్లుపై ఎమ్మెల్యే పరిటాల సునీత హర్షం

.....తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, పెమ్మసాని, రామ్మోహన్ నాయుడుతో భేటీ

.....పలువురు ఎంపీల ఇళ్లలో ఆత్మీయ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత

.....మహిళా ఎమ్మెల్యే, ఎంపీలతో కలిసి సందడిగా గడిపిన ఎమ్మెల్యే సునీత



# రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు మద్దతు ముఖ్యం

రైతు ఉత్పత్తి దారుల సంఘాలతో కలెక్టర్ సమీక్ష

భవిష్యత్‌లో చిరుధాన్యాలే శ్రీరామరక్ష : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..





# పులేరు వంట, వార్పు ల్లో పురుష్.. లు.

.... కుటుంబ పోషణ లో పురుషుల పాత్ర పై అవగాహన కార్యక్రమాలు.

.... సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ ప్రోగ్రాం.

గోరంట్ల ఏప్రిల్ 16 సీమ వార్త





పులేరు గ్రామంలో పోషన్ పక్వాడ కార్యక్రమశీ లో భాగంగా గురువారం పురుషులకు వంటల పోటీల కార్యక్రమాలు సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సోమందేపల్లి సిడిపిఓ డాక్టర్ శాంత లక్ష్మి ఆదేశాను సారం గోరంట్ల మండలం పులేరు గ్రామంలో పోషన్ పక్వాడా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో కుటుంబ పోషణలో పురుషుల భాగస్వామ్యం అనే అంశం పైన పురుషులకు అవగాహన కల్పించడమైనది. గ్రామస్థాయిలో తండ్రుల సమావేశం ఏర్పాటు చేసి గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లల సంరక్షణలో తండ్రుల బాధ్యతపై అవగాహన కల్పించడం జరిగింది . సూపర్వైజర్ మాట్లాడుతూ కుటుంబానికి సమతుల ఆహారం అందించడంలో తండ్రుల బాధ్యత, సహకారం చాలా ఉంది.కుటుంబానికి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు సమకూర్చి ఇంటిలోనీ మహిళలు ,పిల్లల సంరక్షణ బాధ్యత తండ్రులు తీసుకోవాలి.బయట దొరికే ప్యాకెడ్ ఫుడ్,జంక్ ఫుడ్ ఇంటికి తీసుకు రాకుండా అధిక పోషక పోషక విలువలు కలిగిన పండ్లు, కూరగాయలు ,ఆకుకూరలు సమృద్ధిగా తీసుకుని వచ్చి అవి కుటుంబంలోని మహిళలు ,పిల్లలు తీసుకునేలా వారిని ప్రోత్సహించి కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉండేలా పురుషులు బాధ్యత తీసుకోవాలి. అలాగే పిల్లలు మొబైల్స్ టీవీ చూడకుండా చూసే బాధ్యత కూడా తండ్రి తీసుకోవాలి. కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం కలిగితే అది పురుషులపై అధిక భారం ఏర్పడుతుంది అందువలన వారు కుటుంబమంతా పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటూ సరైనటువంటి ఆరోగ్య అలవాట్లు ను అలవాటు చేయాలి .దీనివలన కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది అని సూచించారు. పోషకారం పై అవగాహన కల్పించడానికి,వారిని భాగస్వామ్యం చేయడానికి పురుషులకు వంటల పోటీలు నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు చలపతి, శ్రీదేవి గ్రామ పెద్దలు చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్రామప్ప, శ్రీనివాసులు, నాగభూషణ అంగన్వాడి కార్యకర్తలు శాంతమ్మ, ప్రభావతి,లలిత,ఎం ఎస్ కే ,ఏ ఎన్ ఎం , ఫీల్డ్ అసిస్టెంట్ రఘు, ఆశ,సహాయకురాలు మంజుల, తల్లులు పాల్గొన్నారు

# సార్ మాట ఇస్తున్నాం సర్కార్ స్కూల్ లోనే చేరతాం... 21 మంది విద్యార్థుల ప్రతిజ్ఞ.





.... వీధి వీధిలో, ఇంటింటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్య పరుస్తున్న వైనం.

.... అడ్మిషన్లకై పల్లె బాట పట్టిన...పాలసముద్రం హై స్కూల్, ప్రైమరీ స్కూల్ ల్ల ఉపాధ్యాయులు.

గోరంట్ల ఏప్రిల్ 16 సీమ వార్త.

మండలంలోని పాలసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం అడ్మిషన్స్ కోసం ప్రధానోపాధ్యాయులు రామాంజులు యాదవ్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గోపాల్ హాజరయ్యారు.వీరితో పాటు పూర్వ విద్యార్థులు సోమలింగారెడ్డి, రామచంద్రారెడ్డి బాలరాజు ,విద్యా కమిటీ చైర్మన్, గ్రామ ప్రజలు, పుర ప్రజలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా ప్రభుత్వ పాఠశాలల ప్రవేశంపై ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆ తర్వాత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎంఈఓ గోపాల్ కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజలు అందరూ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాల సౌకర్యాలు మరియు విశిష్టతలు వివరిస్తూ పాఠశాలలో విద్యార్థుల్ని చేర్పించాలని తల్లిదండ్రులను కోరడం జరిగింది మొదటగా ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయిన అశోక్ కుమార్ ని కలిసి అందులో ఐదవ తరగతి చదువుతున్న 21 మంది విద్యార్థులను ఉన్నత పాఠశాలలో చేర్పించుటకై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజులు యాదవ్ సూచనలు ఇవ్వడం జరిగింది తరువాత ప్రతిభ ప్రైవేటు పాఠశాలకు వెళ్లి అక్కడ ఏడవ తరగతి చదువుతున్న 17 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేరమని ప్రధానోపాధ్యాయులు రామానుజుల యాదవ్ కి వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలు అందులో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుల సామర్థ్యాలు మొదలగు వాటిని గురించి వివరించి తమ పాఠశాలలో చేరాలని విద్యార్థులను కోరారు విద్యార్థులు అందరూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే చేరుతామని ప్రకటించారు అటు తరువాత గ్రామంలో వీధి వీధికి ఇంటి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ కోసం మరియు పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలోనే ప్రవేశం కల్పించాలని అన్నింటిని ఉచితంగా ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తోందని దానిని సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రజలకు వివరించారు ముఖ్యంగా విద్యార్థులకు పౌష్టికాహార కల్పనలో భాగంగా ప్రతిరోజు గుడ్డు వారానికి మూడుసార్లు చిక్కి, మూడుసార్లు రాగి జావ, మరియు సన్న బియ్యంతో కూడినటువంటి నాణ్యమైన ఆహారం పిల్లలకు అందివ్వడం జరుగుతుందని 21 రకాల వస్తువులు పిల్లలకు ఉచితంగా అందివ్వడం జరుగుతుందని మరియు మంచి విద్యార్హతలు సర్వీసు ఉన్నటువంటి ఉపాధ్యాయులచే అత్యుత్తమ బోధన చేపట్టడం జరుగుతుందని విశాలమైన తరగతి గదులు,ఆటస్థలం డిజిటల్ విద్యా బోధన,తదితర సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని కాబట్టి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని వాడవాడలా తిరిగి ప్రజలను చైతన్యపరిచారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, బోయ గంగరాజు, బసెట్టి ప్రమద,రాధా రమణ,ఇందిరా రమణి, వేణుగోపాల్,సునీత, విజయలక్ష్మి ,జరీనా, కాంతామని,మంజుల, కవిత, సునీతమ్మ, నరేష్ సి అర్ ఎం టి లు శ్రీనివాసులు నారాయణప్ప పాల్గొన్నారు

## తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

మడకశిర ఏప్రిల్ 16 సీమ వార్త



శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు , టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు వేసవి కాలం లో త్రాగు నీటి సమస్యలు తలె త్తకుండా ఉండే బాధ్యత లు తీసుకుంటున్నాం అని కో క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు తెలిపారు. మండల పరిధిలోని జమ్మానిపల్లి గ్రామం లో త్రాగునీటి సమస్య పైపు లైన్ లీకేజీ లను పరిశీలించిన పంచాయితీ సెక్రటరీ. గౌడనహల్లి పంచాయితీ జమ్మానిపల్లి గ్రామం లో వేసవి కాలం త్రాగు నీటి సమస్యలు తల లె త్తకుండా ముందు జాగ్రత్త చర్యగా గ్రామం లో మూడు త్రాగు నీటి బోర్లు ఉన్నాయి. అందులో ఒక బోరు స్టాటర్ మరమ్మ తులకు నోచుకుని ఉంది నూతన విధ్యుత్ స్తం బాలను పాతడం కొరకు జేసీబీ తో గుంతలు తీసే సమయం లో బీసీ కాలనీ లోని పైపు లైన్ పగిలిపోయి అత్యధిక నీరు వృధా అవుతూ ఎస్సీ కాలనీ వాసులకు నీరు అర కొర వస్తున్నాయని గౌడన పంచాయితీ ఇంచార్జ్ సెక్రటరీ అశోక్ కు క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు చరవాణి ద్వారా పలు త్రాగు నీటి సమస్య ల సమాచారం అందించగా వెంటనే స్పందించిన పంచాయితి సెక్రటరీ గ్రామం లో కి వచ్చి పరిశీలన చేసి త్రాగు నీటి సమస్య లేకుండా చూస్తాము అని గ్రామస్తులకు తెలియజేశారు.

## నారా లోకేష్ నీ కలిసిన గండికోట ట్రాక్ కోచ్ మడకశిర యువకడు కిలిమంజారో యు వి ఈశ్వర్

మడకశిర ఏప్రిల్ 16 సీమ వార్త



ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల గల 21 మంది విద్యార్థుల బృందం నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంపు అధిరోహణ యాత్రను మంత్రి శ్రీ నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో గురువారం ప్రారంభించారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి,ప్రత్యేక అవసరాల గల పిల్లలని అన్ని విధాలా ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు.

## రూ .60 లక్షలతో ఏడీసీసీ బ్యాంక్ భవన నిర్మాణానికి శ్రీకారం

-- మేనేజర్ ఫణి భూషణ్ ఆధ్వర్యంలో మార్కింగ్ పనులు ప్రారంభం



కళ్యాణదుర్గం, ఏప్రిల్ 16 సీమ వార్త

కళ్యాణదుర్గం పట్టణంలోని జూనియర్ కాలేజ్ రోడ్డులో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (ఏడీసీసీ) నూతన భవన నిర్మాణానికి గురువారం చర్యలు ప్రారంభమయ్యాయి. బ్యాంక్ మేనేజర్ ఫణి భూషణ్ ఆధ్వర్యంలో ఇంజనీర్ ప్రసాద్ బృందం నిర్మాణానికి అవసరమైన మార్కింగ్ పనులను చేపట్టింది. ఈ సందర్భంగా మేనేజర్ ఫణి భూషణ్ మాట్లాడుతూ, బ్యాంకు నూతన భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్థలం కేటాయించి భూమిపూజ నిర్వహించారని తెలిపారు. రూ.60 లక్షల అంచనా వ్యయంతో భవన నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు, టెండర్లు ఖరారవడంతో పనులు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం బ్యాంకు అద్దె భవనంలోని పై అంతస్తులో కొనసాగుతున్నందున ఖాతాదారులు మెట్లు ఎక్కే విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ సర్కిల్ సమీపంలోని జూనియర్ కళాశాల రోడ్డులో అన్ని సౌకర్యాలతో కూడిన నూతన భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కొత్త భవనం పూర్తయిన తర్వాత ఖాతాదారులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

## గుంటూరులో... బాలయ్యను సన్మానించిన రాయల్ మురళి.

అనంతపురం ఏప్రిల్ 16 సీమ వార్త.



గుంటూరులో హిందూపూర్ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నీ కలిసి పొలిట్ బ్యూరో గా నియమితులైన శుభసందర్భన శాలువ కప్పి శుభాకాంక్షలు తెలుపుతూ టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి అభినందించారు.

## హంద్రీనీవా కాలువల్లో ఈత నిషేధం

.... ప్రమాదకర ప్రాంతాల్లో పోలీసుల పహారా... సోమందేపల్లి ఎస్సై సుధాకర్ యాదవ్ స్పష్టం.

సోమందేపల్లి ఏప్రిల్ 16 సీమ వార్త.




సోమందేపల్లి మండల పరిధిలో ప్రవహిస్తున్న హంద్రీనీవా కాలువలో ఈత కొట్టడం నిషేధించడం జరిగిందని సోమందపల్లి ఎస్సై సుధాకర్ యాదవ్ యువతను హెచ్చరించారు. ఇటీవల హంద్రీనీవా లో ఈత కోసం వెళ్లి పురాణాలు పోగొట్టుకున్న సంఘటనపై సుధాకర్ యాదవ్ స్పందిస్తూ ప్రస్తుత వేసవి నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలన్నారు. పోలీసుల సూచనలు ధిక్కరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సుధాకర్ యాదవ్ తెలిపారు.

## విద్యలో అత్యున్నత స్థానం పొందాలంటే మార్గం ఇదే.

....ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు.



పుట్టపర్తి ఏప్రిల్ 16 సీమ వార్త.

జగరాజుపల్లి గ్రామ సమీపంలోని మంగళకర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులలో ఉన్నతమైన జ్ఞానం ఎలా వృద్ధి చెందుతుంది అన్న అంశంపై కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా భాస్కర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ లక్ష్యాన్ని చేరుకోవాలంటే తమలోని పరబ్రహ్మ శక్తులను అనవసరమైన కార్యాలకు వినియోగించరాదని చెడు చూడటం వినటం మాట్లాడటం వంటి కార్యక్రమాల ద్వారా శక్తి విచ్ఛిన్నమవుతుందని చదువు మీద మాత్రమే దృష్టి కేంద్రీకరిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులలో 60% కంటే ఐక్యూ లెవెల్స్ పెరిగినవారు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగలరని 80% చేరుకుంటే గ్రూప్ టూ ఉద్యోగాలు పొందగలరని నూరు పర్సెంట్ ఐక్యూ పెంచుకున్న వారు గ్రూప్ వన్ సాధిస్తారని ఆపై ఐక్యూ ఉన్నవారు ఐఏఎస్ కొట్టగలరని తెలియజేశారు ఐక్యూ పెంచుకోవాలంటే శరీరాన్ని వ్యాయామంతో ఆసనంతో ఆరోగ్యంగా ఉంచుకొని పద్ధతి ప్రకారం ప్రాణాయామం చేసి విశ్వశక్తిని తనలోకి నింపుకొని పెంచుకొని నాడీ మండలాన్ని శక్తివంతం చేసి మేధస్సును పెంచుకోవాలని తద్వారా ఉత్తమమైన ఉద్యోగం పరిశ్రమలు అత్యుత్తమమైన రాజకీయాలు వంటి వాటిలో రాణించగలరని తెలియజేశారు. తదనంతరం నేర్చుకున్న విద్యలను జీవన పర్యంతం పాటిస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్లో మార్కుల స్పీడ్ పెంచిన జీపు డ్రైవర్ కొడుకు.

... పేద కుటుంబంలో...980 మార్కులు సాధించిన నవీన్.

గోరంట్ల ఏప్రిల్ 16 సీమ వార్త.



వెలువడిన ఇంటర్ ఫలితాలలో గోరంట్ల పట్టణానికి చెందిన పేద కుటుంబీకులు జీపు డ్రైవర్ రామాంజనేయులు మణి దంపతుల కుమారుడు నవీన్ 1000 మార్కులకు గాను 980 మార్కులు సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన నవీన్ కు డీలర్ రమేష్ తో పాటు స్థానికులు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు.

## పుట్టినరోజు కానుకగా... సర్కార్ స్కూల్లో సేవా కార్యక్రమాలు.

... మాతృశ్రీ ఆశ్రమ నిర్వాకుడు సురేంద్ర బర్త్ డే నాడు విద్యా సామాగ్రి అందజేత.

ఆమడగూరు ఏప్రిల్ 16 సీమ వార్త.



ప్రస్తుత సమాజంలో పుట్టినరోజు వేడుకలు తమ స్థాయికి తగ్గట్టుగా ఆర్భాటంగా చేసుకుంటూ వేలాది రూపాయలు ఖర్చు చేసే నేపథ్యంలో అందుకు భిన్నంగా అనాధ ఆశ్రమాన్ని నడుపుతున్న నిర్వాహకుడు సురేంద్ర మానవత్వాన్ని మరింతగా చాటుకుంటూ తన పుట్టినరోజు నాడు ప్రభుత్వ స్కూల్ పిల్లలకు విద్యా సామాగ్రిని అందజేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు.శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి గా కుమారుడి పుట్టినరోజు సందర్భంగా అమడగూరు గవర్నమెంట్ స్కూల్ లో ఉన్న పిల్లలకు పలక,బలం, ఐస్క్రీం జన్మదినం సందర్భంగా అందజేశారు.ఈ అవకాశం ఇచ్చినందుకు స్కూల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియచేశారు.

# సర్కార్ "బడి లో చేరుదాం.. భవిష్యత్తు బాగు చేసుకుందాం.

..... ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్.

.... 16 నుంచి 23వ తేదీ వరకు ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ చేయండి...జిల్లా కలెక్టర్ అదేశం.

....అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న బడి వయసుగల పిల్లలందరిని ప్రభుత్వ బడుల్లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

.....- ప్రాథమిక/ప్రాథమికోన్నత పాఠశాలలో 5 /8వ తరగతి పూర్తయిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల లోనే ఉండాలి.



**పుట్టపర్తి ఏప్రిల్ 16 సీమ వార్త.** ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించడానికి సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా షెడ్యూల్ ప్రకారం ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ అందరూ బాధ్యతగా ఈ ప్రక్రియలో పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ జి కృష్ణప్ప , సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి మరియు పుట్టపర్తి, కొత్తచెరువు మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు

# రాజకీయ కారణాలవల్లే ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయిన "సింగరేణి"

53వేల కోట్ల బకాయిలు రాబట్టడంలో గుర్తింపు సంఘాలు విఫలం

ఏఐటీయూసీ, ఐఎన్టియుసి సంఘాల స్వార్ధ విధానాలతో పరిష్కారానికి నోచుకోని పెండింగ్ సమస్యలు

12వ వేతన ఒప్పందం అమలకై దశల వారి ఆందోళనలకు సిద్ధం కావాలి

ఏబీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవ నాయక్



**కొత్తగూడెం :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాల వల్లనే ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయిందని బిఎంఎస్ అనుబంధ ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్ ఆరోపించారు. గురువారం స్థానిక బిఎంఎస్ భవన్ లో యూనియన్ ఉపాధ్యక్షులు బి. రాంసింగ్ అధ్యక్షతన జరిగిన సింగరేణి కోల్ మెన్స్ కార్మిక సంఘ్ కార్పొరేట్ ఏరియా, కొత్తగూడెం ఏరియాలకు సంబంధించిన ముఖ్య కార్యకర్తలు, నాయకులు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధిక రాజకీయ జోక్యంతో సంస్థను ఆర్థికంగా బలహీనపరుస్తున్నాయని విమర్శించారు. డిసెంబర్ 2025 నాటికే సింగరేణికి రావలసిన సుమారు రూ.50,000 కోట్ల బకాయిలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్కో, జెన్కో నుండి వసూలు చేయడంలో గుర్తింపు సంఘాలు అయిన ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ విఫలమయ్యాయని విమర్శించారు. దీనివల్ల సంస్థ ఆర్థిక ఇబ్బందులు మరింత తీవ్రమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు.గత రెండు సంవత్సరాలుగా గుర్తింపు సంఘంగా కొనసాగిన ఏఐటీయూసీ తమ కాలంలో స్ట్రక్చర్ మీటింగ్లు నిర్వహించినప్పటికీ, కార్మిక సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అంతేగాక కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు సంఘంగా కాలపరిమితి ముగిసిన తర్వాత ఆందోళనలు చేపట్టడం శోచనీయమని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఏ ఐ టి యు సి, ఐ ఎన్ టి యు సి సంఘాల నాయకులు ప్రకటించిన కార్మిక వర్గానికి సొంతింటి పథకం, పెర్క్స్పై ఇన్కమ్ టాక్స్ రీయింబర్స్మెంట్, చీఫ్ ఫార్మసిస్ట్, చీఫ్ రేడియాలజీ, చీఫ్ ల్యాబ్ టెక్నీషియన్ వంటి క్యాడర్ స్కీమ్ల అమలులో విఫలమయ్యారని విమర్శించారు. నర్సులకు ఆఫీసర్ గ్రేడ్ ఇప్పిస్తామని ప్రకటించి, ఆచరణలో ఎందుకు అమలు చేయకపోయారంటు ప్రశ్నించారు. మారుపేర్ల సమస్యతో వేలాది మంది కార్మికులు రోడ్లపై ఆందోళనలు చేస్తున్నప్పటికీ, వాటి పరిష్కారంలో కూడా వైఫల్యం చెందినట్లు స్పష్టమైందన్నారని వ్యాఖ్యానించారు.అదేవిధంగా కొత్త గనుల కేటాయింపులో రాజకీయ కారణాలతో సింగరేణికి అన్యాయం జరిగిందని ఆరోపించారు. గతంలో గనులు రాకుండా అడ్డుకున్న కార్మిక సంఘాలే ఇప్పుడు వేలం ద్వారా గనులు పొందాలని చెప్పడం దూరంగా ఉందని ఆరోపించారు. ఈ పరిస్థితులకు సంబంధిత సంఘాలు బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.భారతీయ మజ్దూర్ సంఘ్ ( బి ఎం ఎస్) రాజకీయాలకు అతీతంగా సింగరేణి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తోందని మరోసారి స్పష్టం చేశారు. బొగ్గు బ్లాకుల వేలం ద్వారా కొత్త గనులు సాధించి సంస్థ మనుగడ కోసం కృషి చేస్తోందని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న బిఎంఎస్ను కార్మికులు ఆదరించి ప్రత్యేక సంఘంగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 11వ వేతన సవరణ కాలపరిమితి ఈ ఏడాది జూన్ 30వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ఈ ఏడాది జూలై 1వ తేదీ నుండి అమలులోకి వచ్చే 12వ వేతన సవరణ కోసం జేబీసీసీఐ కమిటీని తక్షణమే ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా అన్ని బొగ్గు గనుల వద్ద గేట్ మీటింగ్లు నిర్వహించాలని బిఎంఎస్ నిర్ణయించినట్లు తెలిపారు. అంతేకాక కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి వెంటనే జేబీసీసీఐ ఏర్పాటు చేయాలని కోరుతూ ఏబికేఎంఎస్ ద్వారా లేఖ పంపినట్లు తెలిపారు. 12వ వేతన ఒప్పందానికి సంబంధించిన ఆందోళనల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.ఎస్. పవన్ కుమార్, యూనియన్ నాయకులు ఎం. శ్రీనివాస్, కాసర్ల మోహన్, ఉదయ్, భీమా, బాలకృష్ణ, అశోక్, ఠాగూర్, నరేష్, చంద్రశేఖర్, రవి, వడ్డీ కాసులు, శైలేందర్, వీర కుమార్, రాజేష్, ఆత్రేయ, సుధాకర్, సంగం చందర్, ఇనుపనూరి నాగేశ్వరరావు, నిర్మల తదితరులు, కొత్తగూడెం కార్పొరేట్ బాధ్యతలు నిర్వహిస్తున్న కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రతా నియమాలను పాటించండి..

### సిద్దిపేట పోలీసుల వినూత్న కార్యక్రమం

**సిద్దిపేట :** రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా సిద్దిపేట జిల్లా పోలీస్ యంత్రాంగం 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని వాహన షోరూమ్, పెట్రోల్ బంక్ నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఒక ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలోని షోరూమ్ల,బంకుల యజమానుల సహకారంతో, ప్రతి షోరూమ్ ప్రాంగణంలో మరియు పెట్రోల్ బంక్ ఆవరణలో రోడ్డు భద్రతా నియమాలను వివరించే బ్యానర్లను ఏర్పాటు చేస్తున్నారు. కొత్త వాహనం కొనుగోలు చేసే ప్రతి వినియోగదారుడికి, చోదకులకు రోడ్డు నిబంధనలపై ప్రాథమిక అవగాహన కల్పించడం ఈ చర్య వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం.ప్రతి ప్రయాణం సురక్షితంగా సాగాల న్నదే మా ఆకాంక్ష. షోరూమ్ స్టేక్ హోల్డర్స్ అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం అభినందనీయం. వాహనదారులు కేవలం నిబంధనల కోసమే కాకుండా, తమ కుటుంబ సభ్యుల కోసం రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ సూచించారు.ప్రజలు పోలీసులకు సహకరించి, రోడ్డు భద్రత ను ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరుతున్నాము మీ భద్రతే మా ప్రాధాన్యత.



## అంధకారం నుండి వెలుగులోకి

-మొదటిపేజీ తరువాయి

అంకితభావంతో సేవలందిస్తున్న శంకర నేత్రాలయ వైద్య సిబ్బందిని మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలనే దిశగా మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి కృషి కొనసాగుతుందని మంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎం.ఈ.ఎస్.యు భాను ప్రకాష్ రెడ్డి, శంకర నేత్రాలయ సర్జన్ సుజయ్ సర్కార్, సర్జన్ సాకిబ్ ఉమర్, వైద్య సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు మద్దతు ముఖ్యం.



**అనంతపురం, ఏప్రిల్ 16( సీమవార్త) :**

రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు మద్దతు ఇవ్వడంపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం కూడేరు మండలంలోని ముద్దలపురంలోని రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ యొక్క అత్యాధునిక చిరుధాన్యాలు, వేరుశనగ విలువ జోడింపు కర్మాగారాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ, జిల్లాలో అరటి ఒక ప్రధాన ఉద్యాన పంట అని, దీనికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.
కూడేరు తహసీల్దార్ ఉదయ భాస్కర్తో కలిసి తయారీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ చిరుధాన్యాల బిస్కెట్లు, వేరుశనగ చిక్కీల తయారీ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఆర్ డి.టి.ఏకాలజీ.మల్లారెడ్డి ఆ యూనిట్ ఎదుర్కొంటున్న మార్కెటింగ్ కార్యక్రమాలు మరియు ఇతర ఇబ్బందుల గురించి వివరించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏకతాటిపైకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ యాక్సియన్ ఫ్రాటర్నా ఎకాలజీ సెంటర్కు సలహా ఇచ్చారు. "ప్రస్తుతం, అన్ని ఎఫ్ పి ఓ.లు విలువ జోడింపులో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నాయి, దీనిని మెరుగుపరచాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. రూ.6 కోట్ల ఫ్యాక్టరీలో జరుగుతున్న తయారీ నాణ్యతను ప్రశంసిస్తూ రైతు ఉత్పత్తిదారుల కంపెనీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అనేక ఉత్పత్తులను తయారు చేస్తూ, దేనిపైనా దృష్టి పెట్టకుండా బలమైన "బ్రాండ్ ఇమేజ్"ను అభివృద్ధి చేసుకోవడానికి బదులుగా, కేవలం రెండు "హీరో" ఉత్పత్తులపై దృష్టి కేంద్రీకరించి, స్థానిక ప్రత్యక్ష-వినియోగదారుల అమ్మకాలు మరియు ఎగుమతుల వరకు సాధ్యమయ్యే అన్ని మార్కెటింగ్ మార్గాలను ప్రయత్నించాలని కోరారు. ధృవీకరించబడిన సేంద్రీయ (భాగస్వామ్య హామీ పథకం) కూరగాయలు మరియు వేరుశనగ కోసం ఏ ఎఫ్ ఈ సి.ఇప్పటికే 175 మంది రైతులతో కలిసి పనిచేస్తోందని రెడ్డి తెలిపారు. "అనంతపురం జిల్లాలోని 8 మండలాల్లో 20,000 మంది మహిళా రైతుల ద్వారా సాంప్రదాయ రైతులను సహజ వ్యవసాయ పద్ధతులు పాటించేవారిగా మార్చడాన్ని మేము ప్రోత్సహిస్తున్నాము," అని ఆయన తెలిపారు. వర్షాధార వ్యవసాయంలో ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని, ఏ ఎఫ్ ఈ సి. ద్వారా రక్షిత నీటిపారుదల పద్ధతిలో దానిని ఎలా తగ్గించవచ్చో ఆనంద్ విన్నారు.

## యావత్ మహిళా లోకం గర్వించే రోజు ఇది

**అనంతపురం ఏప్రిల్ 16 సీమ వార్త.**







పార్లమెంట్ లో మహిళా నారీ శక్తి వందన్ అధినియం బిల్లు ప్రవేశపెట్టడం.. దేశంలో యావత్ మహిళా లోకం గర్వించే రోజుగా నిలిచిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభివర్ణించారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో ఆమె సహచర మహిళా ప్రజాప్రతినిధులతో కలిసి ఢిల్లీకి వెళ్లారు. ఇందులో భాగంగానే ఉదయం ఢిల్లీలోని ఎంపీ లావు కృష్ణదేవరాయలు నివాసంలో అల్పాహారం విందుకు హాజరయ్యారు. ఆ తర్వాత పార్లమెంట్ ఆవరణంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ అయ్యారు. మంత్రి సీతారామన్ అందరినీ ఎంతో ఆప్యాయంగా పలకరించారు. మహిళా బిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కూడా ఎమ్మెల్యే పరిటాల సునీత సహచర ప్రజాప్రతినిధులతో కలిశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే సునీతను ఆప్యాయంగా పలకరిస్తూ కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత సాయంత్రం మంత్రి పెమ్మసాని నివాసంలో జరిగిన అల్పాహార విందులో పాల్గొన్నారు. ఆ తర్వాత కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికి వెళ్లారు. అక్కడ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా బిల్లు ప్రవేశపెట్టడం తమ కళ్లారా చేసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ చారిత్రక ఘట్టానికి మేము కూడా సాక్షులు అవుతుండడం గర్వంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు ఇప్పటికే అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని.. అయితే రాజకీయాల్లో ఇంకా వారికి సముచితమైన స్థానం దక్కడం లేదు. జనాభా ప్రకారం మహిళలకు కూడా చట్టసభల్లో ప్రాధాన్యం ఉండాలన్నారు. ఏపీలో మహిళలను ప్రోత్సహించే విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. అసెంబ్లీలో కూడా మిగిలిన పార్టీల కంటే ఎక్కువ స్థానాలు ముఖ్యమంత్రి చంద్రబాబు కేటాయిస్తున్నారన్నారు. ఇప్పుడు 33శాతం అన్నది చట్టంగా మారితే.. మహిళా లోకం సంతోషిస్తుందన్నారు. రాజకీయంగా వారికి మరిన్ని అవకాశాలు ఇచ్చినట్టు అవుతుందన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ లో ఈ బిల్లు పాస్ కావాలని ఆమె ఆకాంక్షించారు. మిగిలిన పార్టీలు దీనిని రాజకీయంగా చూడకుండా మద్దతివ్వాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు.

# వెట్టి చాకిరి ఇంకెన్నేళ్ళు చేయాలి

- జేఏసీ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి
- మహా పాదయాత్ర జయప్రదం చేయండి

అమరాపురం ఏప్రిల్ 16 సీమవార్త

జిల్లా విద్య శాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల విట్టి చాకిరిని ప్రభుత్వం ఇంకా ఎన్ని ఏండ్లు చేయించుకుంటుందని జేఏసీ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు ఓబులేసులు ఆరోపించారు. సమగ్ర శిక్షణ కార్యక్రమాన్ని గత 21సంవత్సరాల నుండి రాష్ట్రంలోని అన్ని మండలాల్లోని మండల విద్యాశాఖ కార్యాలయం నందు, ప్రతి ఉన్నత పాఠశాల నందు, భవిత కేంద్రాల నందు కేజీబీవీ పాఠశాల నందు అలాగే జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం నందు ఇలా 18విభాగాల ఉద్యోగులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు మండల్ లెవెల్ అకౌంటెంట్లు, మెసెంజర్లు, క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్లలు, టిఆర్పీలు లు, ఫిజియోథెరఫిస్ట్ లు, ఆయాలు, పార్ట్ టైం ఇన్సక్టర్స్ కేజీబీవీ పాఠశాలల్లో ప్రిన్సిపాల్స్ , సి ఆర్ టి లు , పీజీటీ లు టీచింగ్ మరియు నాన్ సిబ్బంది తదితరులు చాలీచాలని జీతాలతో కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేసుకున్నట్లు వరకు పేర్కొన్నారు..గత ఈ వైకాపా ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ ద్వారా 22రోజులు



మా సమస్యలపైనా సమ్మె చేసాము. ఆ సమయంలో ప్రస్తుత కూటమి కూటమి నాయకులు మా సమ్మె శిబిరానికి వచ్చి మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మీకు జీతాలు పెంచి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే 2సంవత్సరాలు గడిచిన ఒక్క రూపాయి జీతం కూడా కూడా పెంచలేదు. అలాగే ఏ సమస్య కూడా పరిష్కరించలేదు. సాక్షాత్తు మా విద్యాశాఖకు నారా లోకేష్ మంత్రి గా ఉండి కూడా మాకు న్యాయం చేయకపోవడం అత్యంత బాధాకరంగాభావిస్తున్నాము.ఇందుకు నిరసనగా ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులతో కలిసి మా బాధలు చెప్పుకోవడానికి మే 15వ మంత్రి నారా లోకేష్ ఇంటికి పాదయాత్రగా వెళ్తున్నాము. ఇప్పటికైనా మంత్రి లోకేశ్ మా సమస్యలు పరిష్కరించే విదంగా చూడాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తెలియజేస్తున్నాము.:

సమగ్ర శిక్షా లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేసి, రెగ్యులర్ చేయాలి.

అందరికి వేతనాలు వెంటనే పెంచాలి..

అందరికి హెచ్ఆర్ పాలసీ అమలు .మినియం ఆఫ్ టైం స్కేల్ అమలు చేయాలి.

10 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ గ్రాట్యుడి కల్పించాలి. సామజిక భద్రత పథకాలు పదవి విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలి.వేతనంతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేయాలి, మెరుగైన హెల్త్ స్కీం అమలు చేయాలి.. ఎక్స్రేషియాను 20 లక్షలకు పెంచాలి. మరణించిన ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలి, కారుణ్య నియమాలు చేపట్టాలి తదితర డిమాండ్లను వారు తెలియజేశారు.. పోరుబాట మహాపాదయాత్ర పోస్టర్లను ఈ సందర్భంగా విడుదల చేశారు . ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ప్రసాద్ , రాజా రమేష్, మంజునాథ్, ఓబులరాయ, నరసింహ మూర్తి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# డిపోలో నెలకొన్న సమస్యలపై తీర్చాలని డీఎంకు వినతి

మడకశిర ఏప్రిల్ 16 సీమ వార్త

పట్టణంలోని డిపోలో దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఆర్టిసి డిపో సిబ్బంది డి.ఎమ్ కు వినతి పత్రం సమర్పించారు. శ్రీశైలం సర్వీసును మూడు రోజుల పని దినాన్ని కల్పించాలి అని,పావగడ, మడకశిర నెల్లూరు నైట్ సర్వీస్ కు లింక్ డ్యూటీ లను పెట్టకూడదు అని, నైట్ సర్వీస్ డ్యూటీ డ్రైవర్లు కనీసం 10 గంటల డ్యూటీ చేయవలసి ఉంటుంది . ఈ సర్వీసులకు ఎలాంటి లింకు డ్యూటీలను పెట్టకూడదు.. నూతనంగా వేయడానికి అమలు చేసిన కండక్టర్లు డ్రైవర్లు కీ నందు పదిమంది మహిళా సోదరీమణులు ఉంటే 11 డ్యూటీలను చూపించడం జరిగింది. అదనపుగా ఒక డ్యూటీని మహిళా సోదరీమణుల కొరకు పెట్టడం జరిగింది. ఈ డ్యూటీని తొలగించాలి. హిందూపురం మడకశిర ఓటి సర్వీసులను సింగల్ క్రూగా చేయాలి. కాలం చెల్లిన బస్సు స్థానంలో కొత్త బస్సులు ప్రవేశపెట్టకుండా కాలం చెల్లిన బస్సులను తొలగించినట్లుగా సర్వీసులను కూడా తొలగించు చున్నారు. కొత్త బస్సులను ప్రవేశపెట్టిన తర్వాత ఆ సర్వీసులను పునర్ధరించి నూతన చార్టులో ఆ డ్యూటీ లను చూపాలి. నైట్ అవుట్ సర్వీసులకు ఓటి లింకులను తొలగించి , నైట్ అవుట్ సింగల్ డ్యూటీలుగా పరిగణించాలి. స్పెషలా డ్యూటీలకు మాత్రమే ఓటీ లింకులను ప్రవేశపెట్టాలి. పై సమస్యలను శాంతియుత వాతావరణం లో చర్చలు జరిపి కార్మికుల్లో నెలకొన్న పారిశ్రామిక అశాంతిని దూరం చేసి, పారిశ్రామిక శాంతిని నెలకొల్పాలని, నూతనంగా కండక్టర్లు డ్రైవర్లు కు వేయడానికి అమలుపరిచిన డ్యూటీ చార్ట్ కి లో విధి విధానాలు లోప భూయిష్టంగా ఉన్నాయని



తమరు పై సమస్యలను పరిష్కరించాలని విన య పూర్వకంగా మనవి చేయుచున్నాము. ఈ కార్యక్రమంలో జి.ఎండి రఫీక్ డిపో అధ్యక్షులు, ఈ నారాయణస్వామి నాయక్ ప్రచార కార్యదర్శి, యూనియన్ నాయకులు కే ప్రభాకర్ రెడ్డి , జి మహిపాల్ , రామయ్య, గంగరాజు, ఎస్ కలశప్ప పాల్గొన్నారు.

# బలిజలకు తెలుగుదేశం పార్టీ
# క్రియాశీలక పదవులలో దక్కని చోటు.

పుట్టపర్తి ఏప్రిల్ 16 సీమ వార్త

గతం నుండి తెలుగుదేశం పార్టీలో బలిజలను ఎన్నిక సమయంలో వాడుకొని మిగిలిన సమయాల్లో గ్రామస్థాయిలోనే సరిపెడుతున్నారని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పుట్టపర్తి చింత దామోదర్ పేర్కొన్నారు. టీడీపీ పార్టీ అవిర్భావం నుంచి ఇప్పటి వరకు టీడీపీ ని అంటుపెట్టుకొని పనిచేస్తున్న బలిజ సామాజిక వర్గానికి చెందిన వారికి సముచిత స్థానం లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాయల సీమ లొ లక్షలాది కుటుంబాలు ఉండగా అందులో ఎక్కువ శాతం టిడిపి మద్దతు దారులే, గ్రామీన ప్రాంతం నుంచి పట్టణ ప్రాంతలకు వలసలు వచ్చిన, గతంలో ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్. వైసీపీ. పార్టీ లు అధికారం లొ ఉన్నప్పుడు కూడా ఆ పార్టీల వైపు కన్నెత్తి చూడకుండా వారి అరాచకాలకు ఆకృత్యాలకు బలయ్యాయి. అనేక దాడులు జరిగి ఆర్థికంగా రాజకియంగా దెబ్బ తిన్న వేలాది కుటుంబాలు ఇప్పటి వరకు టిడిపిని అంటి పెట్టుకొనే ఉన్నాయని. అలాంటి వారికీ బలిజ సామాజక వర్గ నాయకులకు ఎమ్మెల్యే ఎంపీ ఇతర టికెట్లు ఇవ్వకున్న పార్టీని నమ్ముకొని పార్టీ ఇచ్చే ఇతర సామాజక వర్గము వారికి బలిజ లు ఎంతో కష్ట పడి ఎన్నో ఇబ్బందులకు గురై పార్టీ ఆదేశించిన వారి గెలుపునకు కృషి చేస్తూ వచ్చారు. ఇతర సామాజిక అభ్యర్థుల విజయాలకు కృసి చేసారు. వారికీ ప్రతి ఎన్నికల ముందు టీడీపీ అధికారం లోకి రాగానే టీడీపీ పార్టీ లొ కష్టపడి పనిచేసిన వారికీ తగిన గుర్తింపు లభించలేదు. నాంనేటెడ్ పదవులు ఇస్తాం మని ప్రతి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే ఎంపీ లు వాగ్దానం లు చేసారు. టీడీపీ అధికారం లేని సమయంలో టీడీపీ పార్టీ పదవులు కేటాయించి తీరా అధికారంలోకి రాగానే వారిని పక్కన పెట్టడం సబబు కాదని వారికి నామినేటెడ్ పోస్టులు, జిల్లా అధ్యక్షులు, ఇతర డైరెక్టర్లు, తదితర పోస్టులను కేటాయించాలని వారు కోరారు. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా జనాభా ప్రాతిపదిక పైన టిడిపిలో ఇప్పటివరకు ఎలాంటి పదవులు దక్కలేదని అందుచేత బలిజలను నిరాశ నెలకొంటుందని, బాబు ఎన్నికలలో, బలిజలు సత్తా చాటడానికి సమైక్యమవుతున్నారని ఆయన తెలిపారు. రాయలసీమ లోని బలిజ సామాజిక వర్గ నాయకులను రాయలసీమ లొ భవిష్యత్ లొ బలిజల అవసరం టీడీపీ పార్టీ కి ఎంత వరకు అవసరం ఉంటుంది వారికీ ఎలాంటి నామినేటెడ్ పదవులు టీడీపీ పార్టీలో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి , పదవుల కోసం పార్టీలోఎంతో మంది ఆశా వహులు ఉన్నారు. వారిని గుర్తించి ఆ నియోజకవర్గం ఇంచార్జ్ లు గాని పార్టీ



అబ్జార్వర్ లు గాని జోనల్ కో అర్దేనేటర్ గాని బలిజ సామాజిక వర్గం లోని సీనియర్ నాయకులు కు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు వర్కింగ్ ప్రేసిడెంట్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా నియోజకవర్గం నాయకులు సినియర్ నాయకులను గుర్తించి వారికీ తగు ప్రాధాన్యత రాష్ట్ర జిల్లా జాతీయ కమిటీ ల లొ అవకాశాలు కల్పించాలని ఎంతో మంది సినియర్ టీడీపీ పార్టీ బలిజ సామాజక నాయకుల కు పార్టీ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పలువురికి అవకాశాలు కల్పించాలనిఆ సామాజిక వర్గ ప్రతినిధిలు కోరారు.

# తమ భూములకు రస్తా చూపించి , రక్షణ కల్పించండి

పుట్టపర్తి ఏప్రిల్ 16 సీమ వార్త

పుట్టపర్తి మండల పరిధిలోని కోవెల గుట్టపల్లి గ్రామంలో ఉన్న రైతులు తమ పంట పొలాలకు రస్తా చూపించాలని ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం ఆ గ్రామ రైతులు ఆర్డీవో సువర్ణకు తమ సమస్యలను వివరించారు. తమ పూర్వీకుల కాలం నుంచి ఇప్పటివరకు గ్రామం నుంచి మా పంట పొలాలకు వెళ్లే రహదారి ఒకరి పొలాల్లో ఒకరు వెళుతూ ఉండేవారమని, పంట పొలాలలో దారి విడుచుకోవడం జరిగిందన్నారు. అయితే ఇటీవల కాలంలో గ్రామంలో కొంతమంది రైతులు ఆర్థిక ఇబ్బందుల వల్ల వారి పొలాలను వేరే గ్రామాలకు చెందిన వ్యక్తులకు అమ్ముకోగా, అక్కడ భూమి కొన్న రైతులు రామప్ప, శ్రీనివాసులు, వెంకటరాముడు మీకు దారి లేదని దారిని సైతం ఆక్రమించారని, వారి పొలాల్లో వెలితే తమపై దాడులు చేస్తామని బెదిరిస్తున్నారని, మా భూములు సైతం ఆక్రమించడానికి చూస్తున్నారని తెలిపారు. ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ రహదారులు మా గ్రామ సమీపంలో నిర్మించారన్నారు. ఆ రహదారి ఉందని తమ గ్రామం నుంచి వెళ్లే రహదారి వారు ఆక్రమించుకున్నారని తెలిపారు.మీ వద్ద ఏమైనా ఆధారాలు ఉంటే తీసుకురండి అంటూ దౌర్జన్యం చేస్తున్నారన్నారు. తమకు న్యాయం చేయాలని ఆర్డీవో కార్యాలయంలో విన్నవించారు. అధికారులు స్పందించి తమ రస్తా సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆ గ్రామ రైతులు వెంకటేష్, ఆంజనేయులు, శ్రీరాములు, నారప్ప, సత్యనారాయణ, ఆదినారాయణ, సాయిరాం, ఆదిమూర్తి, తిరుపాలు, వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.




## లోకేష్ పేరిట నల్ల మాడ లో సంబరాలు.



నల్లమాడ ఏప్రిల్ 16 సీమ వార్త

నల్లమాడ మండల కేంద్రములో స్వాతి క్లినిక్ ఆవరణములో టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా శ్రీ నారా లోకేష్ గారు ఎంపికైన శుభ సందర్భాన కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, మాట్లాడుతూ యువ నాయకుడు భావితరాల ఆదర్శ నేత మంత్రి లోకేష్ బాబు గారిని తెలుగుదేశం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపిక కావడం చాలా సంతోషకరమని, వారి సేవలు రాష్ట్ర ప్రజలకు పార్టీకి అవసరమని, రాష్ట్ర ప్రజల సాధక బాధలు పాదయాత్ర ద్వారా తెలుసుకున్న మహానేత అని ప్రతి కార్యకర్త పార్టీ అధినేత అని పిలుపునిచ్చే నాయకుడని, కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను తక్షణము పరిష్కరించే నాయకుడిని, తెలుగు జనహృదయనేత విజేత, తెలుగు ప్రజలలో వెలుగు నింపే ఆశాజ్యోతి, కార్యకర్తల జీవితాల్లో వెలుగులో నింపే నారా లోకేశ్వరుడు , పార్టీ క్యాడర్ వెన్నెముకని, లోకేష్ బాబు మరెన్నో పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ నల్లమాడ తెలుగుదేశం నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల కన్వీనర్ మైలే శంకర్, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి పుట్ల రవీంద్ర, కనుముక్కల లక్ష్మన్న, అరవింద్ బాబు, ఎస్ నరసింహులు, ఎస్ కేశవరెడ్డి, ఆటో యూనియన్ అధ్యక్షులు కేశవ, ప్రసాద్ బాబు, ఈశ్వరయ్య, ఎం రవికుమార్, ఎం నరసింహులు, రామకృష్ణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలలో ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యేక వార్డులు కేటాయించాలి - కాంగ్రెస్ నాయకులు తుంపర్తి పరమేష్



ధర్మవరం రూరల్ ఏప్రిల్ 16 సీమవార్త :

ధర్మవరం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు తుంపర్తి పరమేష్ మాట్లాడుతూ ధర్మవరంలో పెరుగుతున్న మున్సిపల్ వార్డుల దృష్ట్యా జనాభా దామషా ప్రకారం ఎస్సీ ల కోటాలో 7వార్డులు కేటాయించాలని అలాగే ఎస్టీ లకు ఒక వార్డు మున్సిపల్ ఎన్నికలలో ప్రత్యేక వార్డులు కేటాయించాలని తెలిపారు. అలాగే అత్యంత ప్రాముఖ్యత కలిగిన విషయం అంబేద్కర్ భవన్ నిర్మాణనికి స్థలం కేటాయించాలని దానికి అనువైన స్థలం సర్వే నెంబర్ 555-07, 09 లెటర్ నందు 11-55సెంట్లు జ్వాలాపురం లక్ష్మి నరసింహ స్వామి వారి భూమిలో కేటాయించాలని కూటమి ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. అలాగే మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటన లో వాడుతున్న సున్నం ను రోడ్ల మీద వేయడం, అవసరం లేని చోట్ల కూడా సున్నం ను దుర్వినియోగం పరుస్తున్నారని, అలాగే పురప్రజలకు,వాహనదారులకు అసౌకర్యంగా వుంది అని తెలిపారు. అలాగే రెండేళ్ల కాలంలో మున్సిపాలిటీ నిధుల దుర్వినియోగం ఉందని ప్రజాభిప్రాయంను గౌరవించి కూటమి ప్రభుత్వం మున్సిపాలిటీ నిధులను ఏ విధంగా సద్వినియోగం చేశారనే దానిపై శ్వేతపత్రం విడుదల చేయాలనీ కోరారు.

## బడిలో చేరుద్దాం- బాగుపడదాం విజయవంతం చేద్దాం

- ఎంఈఓ- సత్యనారాయణ

అమరాపురం ఏప్రిల్ 16 సీమవార్త



మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో బడిలో చేరుద్దాం- బాగుపడదాం అనే పేరుతో ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించిన సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు 16 నుంచి 23వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ నిర్వహించడానికి స్థానిక ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించినట్లు ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న బడి వయస్సు గల పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లో నమోదు చేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి సత్యనారాయణ తెలిపారు. ప్రాథమిక/ప్రాథమికోన్నత పాఠశాలలో 5/తరగతి/8 తరగతి పూర్తి అయిన విద్యార్థులు అందరిని తప్పనిసరిగా ఉన్నత పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి సత్యనారాయణ వెంకటరమణ నాయక్ తెలియజేశారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సి ఆర్ ఎం టి లు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, అందరూ బాధ్యతగా ఈ ప్రక్రియలో పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు